## ఇండియన్ ఎకానమీ

# బ్యాంకింగ్ వ్యవస్థ

- దేశ ద్రవ్యవ్యవస్థలో బ్యాంకులు పాత్ర అత్యంత ముఖ్యమైనది. బ్యాంకో, బ్యాంకి అనే ఇటాలియన్ పదాల నుంచి బ్యాంకింగ్ అనే ఆంగ్లపదం ఉద్భవించింది. బ్యాంకి అంటే 'బల్ల' అని అర్థం.
- ప్రపంచంలో అతి ప్రాచీన వాణిజ్య బ్యాంకు 'బ్యాంక్ ఆఫ్ వెనీస్'. ఇది 1157లో ప్రారంభమైంది.

## బ్యాంక్ నిర్వచనాలు

- 'బ్యాంక్‌లు నగదును ఒకరి నుంచి ఇంకొకరికి మార్చే సంస్థలు మాత్రమే కాదు, అవి ద్రవ్యాన్ని సృష్టించే సంస్థలు కూడా' **- సేయర్స్**
- 'సాధారణ వ్యాపార సరళిలో వ్యక్తులు జమకట్టే సొమ్మును వారిపేర కరెంటు ఖాతాల్లో జమకడుతూ, ఆయా వ్యక్తులు జారీ చేసిన చెక్కులను ఆదరిస్తూ చెల్లించే వాటినే బ్యాంక్‌లు అంటారు' **- హెర్బర్ట్ ఎల్ వార్ట్**
- 'కోరిన వెంటనే కానీ, ఇంకో సమయంలో కానీ చెక్కు, డ్రాఫ్ట్, ఆర్డర్ల ద్వారా గానీ, ఇంకోవిధంగా కానీ తిరిగి చెల్లించే షరతుల మీద డిపాజిట్లు స్వీకరించి, ఆ సొమ్మును రుణాలు ఇవ్వడానికి గానీ, పెట్టుబడి కోసం గానీ ఉపయోగించడం బ్యాంకు వ్యాపారం' **- భారత బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం-1949**

appscgroup.blogspot.com

## బ్యాంకింగ్ రకాలు

- **యూనిట్ బ్యాంకింగ్ (Unit Banking):** ఒకే బ్యాంకు కార్యాలయం ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఇది అమెరికాలో వుంది.
- **మిశ్రమ బ్యాంకింగ్:** స్వల్ప కాలిక రుణాలతో పాటు, దీర్ఘ కాలిక రుణాలు ఇచ్చే బ్యాంకులను మిశ్రమ బ్యాంకింగ్ అంటారు. ఈ బ్యాంకింగ్ వ్యవస్థ నెదర్లాండ్, హంగెరీ, జర్మనీ, బెల్జియం దేశాల్లో ఉంది.
- **బ్రాంచి బ్యాంకింగ్:** కేంద్ర ప్రధాన కార్యాలయం ఆధారంగా అంతటా బ్రాంచీలు స్థాపించి కార్యకలాపాలు నిర్వహించడం. ఈ విధానం భారత్, యూకే, కెనడా, ఆస్ట్రేలియాల్లో ఉంది.
- **సామూజిక బ్యాంకింగ్:** రెండు లేదా అంతకంటే ఎక్కువ బ్యాంక్‌లు ఒక కేంద్రస్థాయి కంపెనీ ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తాయి.
- **కరస్పాండెంట్ బ్యాంకింగ్:** ఒక పెద్ద బ్యాంక్ కింద చిన్న యూనిట్ బ్యాంకులు పనిచేసే విధానం. ఈ వ్యవస్థ అమెరికాలో ఉంది.
- **మర్చంట్ బ్యాంకింగ్:** పారిశ్రామిక, వాణిజ్య ప్రాజెక్టుల రూపకల్పనకు విత్త సలహాలు, సూచనలు ఇస్తూ వాటి వాటాలకు, డిబెంచర్లకు చందాపూచీ (Under Writing) ఇచ్చే బ్యాంకులు.
- **రిటైల్ బ్యాంకింగ్:** ఈ విధానంలో వ్యక్తులకు, సంస్థలకు, గృహ, వ్యక్తిగత రుణాలు, వినియోగరుణాలు మంజూరు చేసే ఒక లాభదాయక విధానం.
- **లీడ్ బ్యాంకింగ్:** ఒక ప్రాంత అభివృద్ధికి గాను సరైన ప్రణాళికలు తయారు చేసి అమలు చేయడానికి స్థాపించిన బ్యాంక్‌లు (Area Approach) మనదేశంలో 1968లో గాడ్గిల్ కమిటీ, 1969 నారిమన్ కమిటీ సూచించింది.

## భారత్‌లో బ్యాంకింగ్ చరిత్ర

- 1770లో అలెగ్జాండర్ అండ్ కో ఆంగ్ల ఏజెన్సీ హౌస్ స్థాపన
- 1770లో భారతదేశంలో మొదటి బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ హిందుస్థాన్.
- 1786లో బ్యాంక్ ఆఫ్ ఇండియా
- 1804లో బ్యాంక్ ఆఫ్ బాంబే
- 1806లో మొదటి ప్రెసిడెన్సీ బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ బెంగాల్ స్థాపన
- 1743లో బ్యాంక్ ఆఫ్ మద్రాస్. ఈ బ్యాంకులో అత్యధిక వాటా మూలధనం ఐరోపా వారిది.
- 1881లో పూర్తి భారతీయ యాజమాన్యంతో నెలకొల్పబడిన మొదటి బ్యాంకు ఔద్ కమర్షియల్ బ్యాంక్
- 1894లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్థాపన

### బ్యాంకులు - కమిటీలు

- పీజే నాయక్- బ్యాంక్ గవర్నెన్స్ బోర్డ్‌ల పునఃపరిశీలన
- బ్రహ్మప్రకాష్ కమిటీ- సహకార ఉద్యమంపైసిఫారసులు
- సుఖమయ్ చక్రవర్తి- బ్యాంకుల ప్రాధాన్యత రంగం
- పద్మనాభన్ కమిటీ - బ్యాంకుల పర్యవేక్షణ
- ఎం.ఎస్ వర్మ కమిటీ - బలహీన బ్యాంకుల పునర్వ్యవస్థీకరణ
- ఖాన్ వర్కింగ్‌గ్రూప్ - బ్యాంక్‌లు, అభివృద్ధి విత్తసంస్థలు

## భారతీయ మహిళా బ్యాంక్

- తొలి భారతీయ మహిళా బ్యాంక్‌ను 2013, నవంబర్ 19న ముంబైలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, సోనియాగాంధీ ప్రారంభించారు.

**నినాదం:** Empowering Women, Empowering India

- ఈ బ్యాంక్ మహిళల ఆర్థిక స్వావలంబన, ఆర్థిక స్వాతంత్ర్యం పెంపొందించేందుకు ఏర్పాటు చేశారు.
- ప్రారంభ మూలధనం రూ.1000 కోట్లు
- బ్యాంక్ తొలి ఛైర్‌పర్సన్ ఎం.డి.ఎం ఉషఅనంత సుబ్రమణ్యం.
- 2015, జూలై 07 నాటికి దేశంలో 69 బ్రాంచీలను కలిగి ఉంది.

- 1901లో పీపుల్స్ బ్యాంకు స్థాపన
- 1921లో మూడు ప్రెసిడెన్సీ బ్యాంకులను విలీనం చేసి భారతీయ ఇంపీరియల్ బ్యాంకుగా ఏర్పాటు చేశారు.

## బ్యాంక్‌ల రకాలు

- **వాణిజ్య బ్యాంకులు:** ఇందులో షెడ్యూల్డ్ బ్యాంక్‌లు, నాన్ షెడ్యూల్డ్ బ్యాంక్‌లు అని రెండు రకాలుగా ఉన్నాయి.

## షెడ్యూల్డ్ బ్యాంక్‌లు

- ఆర్‌బీఐ చట్టం 1934లోని రెండో షెడ్యూల్డ్ పరిధిలోకి వచ్చే బ్యాంకులు.

**ఉదా:** ఎస్‌బీఐ, ఇతర జాతీయ బ్యాంకులు

## షెడ్యూల్డ్ బ్యాంక్‌లకు ఉండాల్సిన అర్హతలు

- బ్యాంకింగ్ వ్యాపారం చేస్తూ, వాటా మూలధనం రూ. 5 లక్షల నికర విలువకు తక్కువ కాకుండా ఉండాలి.
- డిపాజిటర్ల సదుపాయాలకు భంగకరమైన కార్యకలాపాల్లో పాల్పడకూడదు. జాయింట్ స్టాక్ కంపెనీగా నమోదవ్వాలి.

### షెడ్యూల్డ్ బ్యాంక్‌లు ఆర్‌బీఐ నుంచి పొందే సదుపాయాలు

- ఆర్‌బీఐ నుంచి బ్యాంక్ రేటుకు రుణాలను, అడ్వాన్సులను పొందే అర్హత.
- క్లియరింగ్ హౌస్ హోదా లభిస్తుంది.
- ఆర్‌బీఐ నిబంధనలకు లోబడి First clss exchange billsకు రీ డిస్కౌంట్ చేసే అవకాశం లభిస్తుంది.

## నాన్ షెడ్యూల్డ్ బ్యాంక్‌లు

- ఆర్‌బీఐ చట్టం 1934 2వ షెడ్యూల్డ్ పరిధిలోకి రాని బ్యాంక్‌లు. ఇవి సీఆర్ఆర్ నిబంధనలు పాటించాలి.

## ప్రభుత్వ రంగ వాణిజ్య బ్యాంక్‌లు

- ఇవి ప్రభుత్వ రంగంలో పనిచేసే బ్యాంక్‌లు
- దేశంలో ప్రస్తుతం 27 ప్రభుత్వరంగ బ్యాంక్‌లు ఉన్నాయి.
- వీటిలో జాతీయం చేసిన 20 బ్యాంక్‌లు (పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో న్యూ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1993లో విలీనం చేయబడింది)
- ప్రస్తుతం 19 జాతీయ బ్యాంక్‌లు ఉన్నాయి.
- ఎస్‌బీఐ గ్రూప్ బ్యాంకులు - 6, ఐడీబీఐ లిమిటెడ్, భారతీయ మహిళా బ్యాంక్.
- ప్రస్తుతం ప్రభుత్వరంగంలో ఎఫ్‌డీఐల పరిమితి 20 శాతం.
- 1969లో దేశంలో బ్యాంక్ బ్రాంచీల సంఖ్య 8262. వీటిలో గ్రామీణ ప్రాంతంలో 1860 శాఖలు, పట్టణ ప్రాంతంలో 6402 శాఖలు ఉన్నాయి.
- 1969లో 23 శాతం బ్యాంకు బ్రాంచీలు గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవి. ప్రతి 6400ల జనాభాకు ఒక బ్యాంక్ బ్రాంచి ఉండేది.
- దేశంలో 2014, జూన్ 30 నాటికి 121,535 బ్యాంక్ బ్రాంచీలు ఉన్నాయి.
- వీటిలో గ్రామీణ ప్రాంతాల్లో 38.7 శాతం బ్యాంక్ బ్రాంచీలు ఉన్నాయి.
- ప్రతి 15,000ల జనాభాకు ఒక బ్రాంచి ఉంది.

## ప్రైవేటు రంగ వాణిజ్య బ్యాంక్‌లు

- నరసింహం కమిటీ ప్రైవేటు బ్యాంక్‌లను బ్యాంకింగ్ రంగం

- గోష్ కమిటీ- బ్యాంక్ నిధులు సమన్వయం, దుర్వి నియోగం
- నచికేత్‌మోర్ కమిటీ - బ్యాంకింగ్ రంగంలో సంస్కరణలు
- బిమల్ జలాన్ కమిటీ- నూతన బ్యాంక్ దరఖాస్తుల పరిశీలన
- పద్మనాభన్ కమిటీ- బ్యాంకులు చేసే ఆర్థిక ఎగుమతులు

## బ్యాంకులు - సమాచారం

- అత్యధిక శాఖలు విదేశాల్లో గల బ్యాంకులు– SBI- 53 శాఖలు, బ్యాంక్ ఆఫ్ బరోడా- 51
- భారతదేశ బ్యాంక్ శాఖలు ఎక్కువ కలిగిన దేశం–**యూకే- 30 శాఖలు, హాంగ్‌కాంగ్-19 శాఖలు**
- అత్యధిక బ్యాంక్ కార్యాలయాలు ఉన్న రాష్ట్రం– ఉత్తరప్రదేశ్ (12,121 కార్యాలయాలు)
- మహారాష్ట్ర- 9, 635 కార్యాలయాలు
- అత్యధిక బ్యాంక్ డిపాజిట్లు గల రాష్ట్రం– **ఢిల్లీ- 11.1 శాతం**

appscgroup.blogspot.com

లోకి తీసుకురావాలని సూచించింది.

- ప్రైవేటు బ్యాంకల స్థాపనకు 1993 లో ఆర్‌బీఐ కొన్ని మార్గదర్శకాలను ఇచ్చింది. వాటిప్రకారం బ్యాంక్ స్థాపనకు రూ. 200 కోట్ల మూలధనం, మూడేండ్లలో దానిని రూ. 300 కోట్లకు పెంచుకోవాలి.
- మన దేశంలో ప్రస్తుతం 23 ప్రైవేటు వాణిజ్య బ్యాంక్‌లు ఉన్నాయి.
- ఈ బ్యాంక్‌లు ప్రాధాన్యతా రంగాలకు 40 శాతం రుణాలు ఇవ్వాలి.
- ప్రైవేటు వాణిజ్య బ్యాంకుల్లో ఎఫ్‌డీఐల పరిమితిని 49 శాతం నుంచి 74 శాతానికి పెంచారు.
- దేశంలో తొలి ప్రైవేటు బ్యాంక్ క్యాథలిక్ షరీన్ బ్యాంకు. దీనిని 1920లో స్థాపించారు.

## సహకార బ్యాంక్‌లు

- సహకార బ్యాంక్‌లు మనదేశంలో వాణిజ్య బ్యాంక్‌ల మాదిరిగానే పనిచేస్తాయి.
- వాణిజ్య బ్యాంక్‌లు పార్లమెంటు చట్టం ద్వారా ఏర్పాటు జరిగితే సహకార బ్యాంక్‌లను వివిధ రాష్ట్రాల చట్టాలకు అనుగుణంగా ఏర్పాటు చేశారు.
- వీటిపై ఆర్‌బీఐకి పాక్షిక నియంత్రణ ఉంటుంది.
- మనదేశంలో సహకార బ్యాంక్‌ల వ్యవస్థ 3 దశల్లో ఉంటుంది.

1. రాష్ట్ర సహకార బ్యాంక్ (ఎస్‌సీబీ) – రాష్ట్రస్థాయిలో
2. జిల్లా సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకు (డీసీసీబీ) – జిల్లా స్థాయిలో
3. ప్రాథమిక వ్యవసాయ పరిమితి సంఘాలు – ప్రాథమిక స్థాయిలో

- ఆర్‌బీఐ నుంచి రుణాలను సహకార బ్యాంక్‌లు తీసుకొని వ్యవసాయ, వ్యవసాయ సంబంధ రుణాలను ఇస్తాయి.
- పీఏసీఎస్‌లు స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తాయి.
- భూమి అభివృద్ధి కోసం దీర్ఘకాలిక రుణాలను ఇస్తాయి.

## ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు

- మనదేశంలో ఆర్‌ఆర్‌బీలు 1975, అక్టోబర్ 2న ప్రారంభమయ్యాయి.
- 1976 ఆర్‌ఆర్‌బీ యాక్ట్ ప్రకారం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేయడానికి నరసింహం కమిటీ, సరయూ కమిటీ ఆర్‌ఆర్‌బీలను స్థాపించాలని సూచించాయి.
- 1975, అక్టోబర్ 2న ఐదు ఆర్‌ఆర్‌బీలు ప్రారంభమయ్యాయి. అవి. 1. మొరదాబాద్ (ఉత్తరప్రదేశ్), 2. గోరక్‌పూర్ (ఉత్తరప్రదేశ్), 3. బివానీ (హర్యానా), 4. జైపూర్ (రాజస్థాన్), 5. మాల్డా (పశ్చిమబెంగాల్).
- **కేల్కర్ కమిటీ:** 1987 తరువాత నూతన ఆర్‌ఆర్‌బీల స్థాపన వద్దని సూచించాడు.
- **కేసీ చక్రవర్తి కమిటీ:** ఆర్‌ఆర్‌బీల క్యాపిటల్ రిస్క్ పై సిఫారసు.
- 2014, డిసెంబర్ వరకు దేశంలో 56 ఆర్‌ఆర్‌బీలు ఉన్నాయి. వాటి శాఖలు 19082.
- **SBI:** 1921లో మూడు ప్రెసిడెన్షియల్ బ్యాంక్‌లతో ఏర్పాటైన ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను 1953లో గోర్వాలా కమిటీ సూచన మేరకు ఎస్‌బీఐగా 1955, జూలై 1న ఏర్పాటు చేశారు.

- మనదేశంలో 2012, మార్చి 31 నాటికి 370 జిల్లా సహకార బ్యాంక్‌లు ఉన్నాయి.
- 2012 మార్చి 31 నాటికి 31 రాష్ట్ర సహకార బ్యాంకులు ఉన్నాయి.
- సహకార బ్యాంక్‌ల క్రెడిట్ స్ట్రక్చర్‌పై ప్రొ. వైద్యనాథన్ అధ్యక్షతన ఏర్పడిన టాస్క్‌ఫోర్స్ సూచనలు చేసింది.
- దేశంలో పట్టణ సహకార బ్యాంకులు 2005 నుంచి ఆర్థికంగా బలోపేతం అయ్యాయి.
- 2012, మార్చి 31 నాటికి 1618, 2011 మార్చి 31 వరకు 1642 పట్టణ సహకార బ్యాంకులు ఉన్నాయి.
- సహకార సంఘాలపై సంస్కరణలకు 'హజారీ కమిటీ' (1975) నియామకం జరిగింది.

## SBI అనుబంధ బ్యాంకులు

- స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ జైపూర్
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాల
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావెన్‌కోర్
- 1963లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్, జైపూర్ విలీనం అయి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్ అండ్ జైపూర్‌గా మారింది.
- 2008, ఆగస్టు 31లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర ఎస్‌బీఐలో విలీనం అయింది.
- 2010లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్ ఎస్‌బీఐలో విలీనం అయింది.
- 2014, జూన్ 30 నాటికి ఎస్‌బీఐ బ్రాంచీలు–21, 684

## వాణిజ్య బ్యాంక్‌ల విధులు

### ప్రాథమిక విధులు

- డిపాజిట్లను స్వీకరించడం. దీనిలో సేవింగ్ డిపాజిట్లు, కరెంట్ అకౌంట్ డిపాజిట్లు
- రుణాలను ఇవ్వడం
- పరపతి సృష్టించడం
- చెక్కు పద్ధతిని ప్రోత్సహించడం

### కాల పరిమితి డిపాజిట్లు

దీనిలో ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు

## అనుషంగిక విధులు

- **ప్రాతినిధ్యపు విధులు:** దీనిలో బీమా ప్రీమియంలు, చందాలు చెల్లించుట, వడ్డీలు, డివిడెంట్లు వసూల్ చేయడం.
- **సాధారణ ఉపయోగ విధులు:** లాకర్ సదుపాయం కల్పించుట, ట్రావెలర్ చెక్కులను విడుదల చేయు విధులను నిర్వహిస్తున్నాయి.
- **పరపతి సృష్టి:** ద్రవ్యాన్ని ముద్రించడం కేంద్రబ్యాంక్, కేంద్ర ప్రభుత్వం చేస్తే పరపతిని సృష్టించడం వాణిజ్య బ్యాంకుల పని. ఆర్‌బీఐ నగదు విలువను తక్కువ నిర్ణయిస్తే పరపతి సృష్టి ఎక్కువగా ఉంటుంది. అంటే నగదు విలువకు, పరపతి సృష్టికి విలోమ సంబంధం ఉంటుంది.
- ప్రపంచంలో మొదటి క్రెడిట్‌కార్డుని విడుదల చేసిన బ్యాంక్ **- Dinors Club**
- భారత్‌లో మొదటి క్రెడిట్ కార్డ్‌ని ప్రవేశపెట్టిన బ్యాంక్– **సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
- ప్రపంచంలో తొలి ఏటీఎంను ప్రవేశపెట్టిన బ్యాంక్– **బార్ క్లే బ్యాంక్, లండన్**
- దేశంలో తొలి ఏటీఎంను ప్రవేశపెట్టిన బ్యాంక్- **HSBC**
- దేశంలో తొలి ISO సర్టిఫికెట్ పొందిన బ్యాంక్ – **కెనరా బ్యాంక్**
- దేశంలో విదేశీ బ్యాంక్‌లు 47 ఉన్నాయి. ఇవి 321 బ్రాంచీలను కలిగి ఉన్నాయి. మరో 46 విదేశీ బ్యాంక్‌ల ఆఫీస్‌లను దేశంలో నిర్వహిస్తున్నారు.
- అత్యధిక శాఖలు గల విదేశీ బ్యాంక్ స్టాండర్ చార్టర్ బ్యాంక్– 96 బ్రాంచీలు, హెచ్‌ఎస్‌బీసీ–50 శాఖలు ఉన్నాయి.
- మనదేశ బ్యాంక్‌లు విదేశాల్లో 2013, మార్చి 31 నాటికి 284. బ్రాంచీల ద్వారా సేవలందిస్తున్నాయి. వీటిలో 18 ప్రభుత్వరంగ బ్యాంకులు 247 బ్రాంచీలు. 6 ప్రైవేటు రంగ బ్యాంకులు 37 శాఖల ద్వారా సేవలందిస్తున్నాయి.
- బ్యాంకింగ్ అంబుడ్స్‌మెన్ పథకాన్ని ఆర్‌బీఐ 1995, జూన్ 14న ప్రారంభించింది.
- రుణాల రికవరీ ట్రిబ్యునల్స్‌ను 1994, జూన్‌లో ప్రారంభించింది. ఇవి కోల్‌కత్తా, ఢిల్లీ, జైపూర్, అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నైలలో ఉన్నాయి.